

హైదరాబాద్ వార్త

### అదుపు తప్పి కారు బోల్తా
## విద్యార్థి దుర్మరణం



మృతుడు కళ్యాణ్‌రెడ్డి (ఫైల్)

దుండిగల్, జనవరి 28 ప్రభాతవార్త: కారు అదుపు తప్పి విద్యుత్ స్థంభాన్ని ఢీకొట్టి బోల్తాపడడంతో ఓ విద్యార్థి మృతిచెందిన సంఘటన దుండిగల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సిద్దిపేట ప్రాంతానికి చెందిన మహేందర్‌రెడ్డి కుమారుడు కళ్యాణ్‌రెడ్డి(20) సిఎంఆర్ ఇంజినీరింగ్ కళాశాలలో బిటెక్ మూడవ సంవత్సరం విద్యనభ్యసిస్తూ కొంపల్లిలో నివాసం ఉంటున్నారు. అదివారం కళ్యాణ్‌రెడ్డి తన మిత్రులు జానకీరామ్, చందు, ధనుష్, శివసాయిలతో కలిసి కారు(టిఎస్04 ఎఫ్‌జె1562)లో బాచుపల్లికి వెళ్ళారు. పనులు ముగించుకొని తిరిగి రాత్రి 12:30గం సమయంలో కొంపల్లికి వస్తుండగా మార్గమధ్యంలోని సాయినాథ్ సొసైటీ మూలమలుపు వద్ద చేరుకోగానే కారు అదుపు చేయలేక రోడ్డు పక్కన ఉన్న విద్యుత్ స్థంభాన్ని ఢీకొట్టడంతో కారు బోల్తాపడింది. ఈప్రమాదంలో కళ్యాణ్‌రెడ్డి తీవ్రగాయాలపాలైన అక్కడికక్కడే మృతిచెందగా కారు నడుపుతున్న జానకీరామ్‌తో పాటు ధనుష్, శివసాయి, చందులు గాయాలపాలైయ్యారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకొని క్షతగాత్రులను చికిత్స కోసం స్థానికంగా ఉన్న వైద్యశాలకు తరలించారు. మృతుని బంధువులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని మృతదేహాన్ని వైద్యశాలకు తరలించారు. కేసు దర్యాప్తులో ఉంది.

## సికింద్రాబాద్ అల్ఫాహోటల్‌కు బాంబు బెదరింపు

కంటోన్మెంట్, జనవరి 28 ప్రభాతవార్త: సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ ఎదురుగా ఉన్న అల్ఫాహోటల్‌లో బాంబుపెట్టినట్లు బెదిరింపు కాల్ వచ్చింది. ఖమ్మం జిల్లాకు చెందిన ఓ గుర్తు తెలియని వ్యక్తి శనివారం రాత్రి 100 పోలీస్ కంట్రోల్ రూమ్‌కు ఫోన్ చేసి సికింద్రాబాద్ అల్ఫాహోటల్‌లో బాంబుపెట్టామని, మరి కాసేపట్లో బాంబు పేలుతుందని సమాచారం అందింది. దాంతో అప్రమత్తమైన నార్త్‌జోన్, మార్కెట్ పోలీసులు హోటల్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. మారె ్కట్ పోలీసులు, బాంబు స్క్వాడ్ పోలీసులు హోటల్‌ను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. అదే విధంగా మూసి వేసిన హోటల్ షెట్టర్లను కూడా తనిఖీ చేశారు. దాదాపు పోలీసులు గంటపాటు తనిఖీలు చేసి ఏమి లేదని తేలడంతో పోలీసులు ఊపిరి పీల్చుకున్నారు. 100 పోలీస్ కంట్రోల్‌రూమ్‌కు ఫోన్ చేసిన అజ్ఞాత వ్యక్తి అచూకీ కోసం దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## ఏకాగ్రత చెస్ అకాడమీ చిన్నారుల్లో విశేష ప్రతిభ దాగి ఉంది

**రష్యన్ క్రీడాకారుడు సుపర్ గ్రాండ్ మాస్టర్ సెర్జి తివియాకోవ్**



ఏకాగ్రత క్రీడాకారిణి శ్లోకతో చెస్ ఆడుతున్న సూపర్ గ్రాండ్ మాస్టర్ సెర్జి తివియాకోవ్

హైదరాబాద్, జనవరి 28 ప్రభాతవార్త: ఏకాగ్రత చెస్ అకాడమీ చిన్నారుల్లో విశేష ప్రతిభ దాగి ఉందని రష్యన్ క్రీడాకారుడు సుపర్ గ్రాండ్ మాస్టర్ సెర్జి తివియాకోవ్ పేర్కొన్నారు. ఆదివారం జాబ్లీహిల్స్‌లోని ఏకాగ్రత చెస్ అకాడమీలో రెండు రోజుల పాటు నిర్వహించిన శిక్షణా శిభిరంలో చిన్నారులతో కలిసి చెస్ ఆడారు. క్రీడాకారులకు తన అనుభవాలతో పాటు పలు మెళకువలు, సూచనలు చేశారు. భారతీయులు కనిపెట్టిన చెస్ క్రీడ ప్రపంచలో తెలివైన ఆటగా ప్రసిద్ధికెక్కిందని, చెస్‌తో ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం పెరుగుతుందన్నారు. మాస్టర్ గ్రాండ్ మాస్టర్స్ శ్లోక దండు, తనీష్, ఆటతీరు అద్వితీయమని, అకాడమీ చిన్నారులు చాల చురుకుగా ఆటతీరును కనబరుస్తున్నారని అన్నారు. అకాడమీ సీఈవో సందీప్ నాయుడు మాట్లాడుతూ సెర్జి తివియాకోవ్ వరల్డ్ చాంపియన్స్‌పై గెలిచారని, ఆయన అనుభవం చిన్నారులకు చాలా ఉపయోగపడుతుందన్నారు. ఆయన రాసిన బుక్స్ చిన్నారులకు ఆదర్శమన్నారు. ఈ కార్యక్రమంలో కోచ్‌లు చైతన్య, షీతల్‌తో పాటు చిన్నారుల తల్లి,తండ్రులు పాల్గొన్నారు.

## బంధు సొసైటీ సమాజాభివృద్ధికి పాటుపడాలి: ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్



బంధు సొసైటీ కార్యదర్శి హంసరాజ్‌ను అభినందిస్తున్న బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్.ఎస్.ప్రవీణ్ కుమార్

అడ్డగుట్ట, జనవరి 28 ప్రభాతవార్త: బంధు సొసైటీ లో పని చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ శాఖలలోని వివిధ విభాగాలలో పనిచేస్తున్న ఉద్యోగులు, రిటైర్డ్ ఉద్యోగులు సమజాభివృద్ధికి పాటుపడాలని బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్ తెలిపారు. అడ్డగుట్ట డివిజన్‌కు చెందిన జి.హంసరాజ్ 13 సంవత్సరాల నుంచి బంధు సొసైటీలో పనిచేసి అనేక సేవలు అందించిన హంసరాజ్‌ను బిఎస్‌పి రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ ఆర్.ఎస్.ప్రవీణ్‌కుమార్, బంధు సొసైటీ వ్యవస్తాపక అధ్యక్షుడు, ఐఆర్‌టీఎస్ అధికారి అప్పికట్ల భరత్ భూషణ్, అధ్యక్షులు పల్లెల వీర స్వామిలు హంసరాజ్‌కు శాలువ కప్పి సత్కరించారు.

# గతమెంతో ఘనం

**వివాదాల సుడిగుండంలో పంజాగుట్ట పోలీస్‌స్టేషన్**

హైదరాబాద్, జనవరి 28 ప్రభాతవార్త: ఒకప్పుడు దేశంలోనే రెండో ఉత్తమ పోలీస్‌స్టేషన్‌గా గుర్తింపు. హైదరాబాద్‌లోనే కీలకమైన ప్రాంతం. దీని పరిధిలో సుమారు 3.5లక్షల మంది జనాభా. ఐదు సెక్టార్లు. 130 మందికి పైగా పోలీసు సిబ్బంది. అంతటి ప్రాధాన్యత ఉన్న పంజాగుట్ట పోలీస్‌స్టేషన్‌కు వివాదాలు వెంటాడుతున్నాయి. డ్రంకన్ డ్రైవ్ కేసులో పట్టుబడిన ఇద్దరు నిందితులు పోలీసుల నుంచి తప్పించుకొని పారిపోవటం సంచలనంగా మారింది. శుక్రవారం రాత్రి పాతబస్తీకి చెందిన అమీర్‌అలీ అనే దొంగ మద్యం మత్తులో కారు నడుపుతూ పంజాగుట్ట వద్ద బీభత్సం సృష్టించాడు. స్థానికులు అతడిని పట్టుకొని పోలీసులకు అప్పగించారు. గాంధీ ఆసుపత్రిలో వైద్య పరీక్షలకు తరలించగా పోలీసుల కళ్లుగప్పి పారిపోయాడు. గత నెల 23 అర్థరాత్రి దాటాక ఖరీదైన కారు మితిమీరిన వేగంతో ప్రజాభవన్ ఎదుట ట్రాఫిక్ బారికేడ్లను ఢీ కొట్టింది. బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ తనయుడు సాహేల్ అలియాస్ రాహుల్ కారు నడిపిస్తున్నట్లు నిర్ధారించారు.

➡ ఈ ఘటనలో ఇదే పోలీస్‌స్టేషన్‌లో అప్పటి ఇన్‌స్పెక్టర్ దుర్గారావు స్వయంగా నిందితుడిని అదుపులోకి తీసుకొని తన కారులో స్టేషన్‌కు తరలించారు. ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్‌లో బ్రీత్ ఎనలైజర్‌తో పరీక్షించేందుకు అతడిని తీసుకెళ్లాడు. అక్కడి నుంచి పారిపోయిన సాహేల్ తన స్థానంలో డ్రైవర్‌ను నిందితుడిగా పోలీస్‌స్టేషన్‌కు పంపారు. ఈ వ్యవహారంలో సీఐ సహకరించినట్లు ఉన్నతాధికారుల విచారణలో రుజువు కావటంతో ఆయనపై సస్పెన్షన్ వేటు వేశారు.ఈ కేసులో ఆయనకు సహకరిచంఇన బోధన్ సీఐను కూడా ఆదివారం పోలీసులు అరెస్టు చేశారు.

➡ గతంలో ఇదే పోలీస్‌స్టేషన్‌లో పనిచేసిన ఇద్దరు కానిస్టేబుల్స్ పెట్రోలింగ్ విధులు నిర్వర్తించే సమయంలో మద్యం తాగుతూ పట్టుబడ్డారు. ఇక్కడ పనిచేస్తున్న ఒక ఎస్సై అక్కడకు వచ్చే మహిళా బాధితుల పట్ల అనుచితంగా ప్రవర్తిస్తున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తాయి. నాలుగేళ్ల క్రితం రౌడీషీటర్లతో స్నేహం చేసిన ఇదే ఠాణాలో ఓ ఎస్సైను నిధుల నుంచి తప్పించారు. పోలీస్‌స్టేషన్‌నే వసూళ్ల అడ్డగా మార్చిన ఒక ఇన్‌స్పెక్టర్ బదిలి చేసిన రాజకీయ ఒత్తిళ్లతో అదేచోట రెండు సంవత్సరాలు కొనసాగాయి. ప్రస్తుతం పోలీస్‌స్టేషన్‌కు ఫిర్యాదు చేసేందుకు ఎవరొచ్చినా కొందరు ఎస్సైలు బేరాసాలు అడుతున్నట్లు ఆరోపణలున్నాయి. వరుస ఘటనల నేపథ్యంలో ఈ పోలీస్‌స్టేషన్‌లో ఎస్‌హెచ్‌వో పోస్టింగ్ అంటేనే వెనుకడుగు వేసే పరిస్థితి తలెత్తినట్లు పోలీసు వర్గాల్లో చర్చ జరుగుతోంది. ఇన్‌స్పెక్టర్ సస్పెన్షన్ ముందు వరకూ ఇక్కడ ఎస్‌హెచ్‌వో అంటే విపరీతమైన పోటీ ఉండేది. తాజాగా వెలుగు చూస్తున్న వరుస ఘటనలు, వివాదాలతో మొన్నటి వరకూ ఆసక్తిచూపిన సీఐలు ఇక్కడ పోస్టింగ్ అంటే ముఖం చాటేసినట్లు సమాచారం.

## భర్త ఉద్యోగానికి వెళ్లాక అదృశ్యమైన భార్య



అదృశ్యమైన కృష్ణప్రియ

నార్సింగి, జనవరి 28 ప్రభాతవార్త : భర్త ఉద్యోగానికి వెళ్లిన తరువాత భార్య అదృశ్యమైన సంఘటన నార్సింగి పోలీసు స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం తూర్పు గోదావరి జిల్లా రామచంద్రపురం మండలంకు చెందిన భాస్కర్‌రావ్ కుమారుడు బాలకృష్ణ(29) రెండేళ్ల క్రితం కృష్ణ ప్రియ(22)ను వివాహం చేసుకున్నాడు. ఇద్దరు రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ గ్రామం బిగోనియాలో నివాసముంటున్నాడు. బాలకృష్ణ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఎప్పటిలాగే ఈ నెల 27.వ,తేదీన ఉద్యోగం నిమిత్తం ఇంటి నుంచి బాలకృష్ణ వెళ్లాడు. మధ్యాహ్నం రెండున్నర గంటల సమయంలో భార్యకు ఫోన్ చేయగా స్పందన రాలేదు. దీంతో తన సోదరి దూర్గ భవానికి ఫోన్‌చేసి ఇంటికెళ్లి చూడాలని చెప్పాడు. ఆమె ఇంటికెళ్లి చూడగా ఇంటికి తాళం వేసి ఉందని, దుర్గా భవాని కనిపించడం లేదని తెలిపింది. వెంటనే పరిసర ప్రాంతాలు, స్నేహితులు, బంధువుల ఇళ్ల వద్ద వాకాబు చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో నార్సింగి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

**ఉస్మానియా పీజీ హాస్టల్ బాత్రూమ్‌లోకి ప్రవేశించిన వ్యక్తి అరెస్ట్**



3లో

## ఫ్యాన్స్.. జోష్

**అభిమానులతో కిక్కిరిసిన స్టేడియం**

**ఇండియా ఓడినా ఎంజాయ్ చేసిన ఫ్యాన్స్**







భారత్-ఇంగ్లాండ్ జట్ల మధ్య ఉప్పల్ స్టేడియంలో జరిగిన టెస్టు మ్యాచ్‌కు అభిమానులు పోటెత్తారు. వారాంతరం కావగడంతో ఫ్యాన్స్ పెద్ద సంఖ్యలో ఉప్పల్ స్టేడియానికి తరలివచ్చారు. నాలుగు రోజులుగా స్టేడియంతో పాటు, ఆ పరిసర ప్రాంతాలు జనసందోహంగా మారాయి. హెచ్‌సిఏ తీసు కున్న నిర్ణయంతో విద్యార్థులు, సాయుధ బల గాల సిబ్బంది కుటుంబ సభ్యులను స్టేడియంలోకి ఉచితంగా అనుమతించడంతో ప్రేక్షకుల సంఖ్య గణనీయంగా పెరిగింది. క్రీడాకారుల బ్యాటింగ్‌ను అస్వాధించారు. వికెట్లు తీసినప్పుడల్లా ఉత్సాహకర వాతావరణం కనిపించింది. చివరకు ఉప్పల్ వేదికగా జరిగిన తొలి టెస్టులో 28 పరుగుల తేడాతో భారత్‌పై ఇంగ్లాండ్ విజయం సాధించింది.



ఐక్యత, విజయాన్ని వేడుక చేసుకుంటూ నిర్వహించిన ఇనర్బిట్ దుర్గం చెరువు రన్‌లో పాల్గొన్న రన్నర్లు



నగరంలో జరిగిన ఒక కార్యక్రమంలో పాల్గొన్న సినీనటి రెహాసచిదేవా

**హోంగార్డు వేధింపులతో వ్యక్తి ఆత్మహత్య**



హోంగార్డు గోవింద నాగరాజు

3లో



2లో

కొండాపూర్‌లోని విజ్ఞాన్ బోత్రి స్కూల్ నిజాంపేట్ ప్రీ ప్రైమరీ 6లో 29వ వార్షికోత్సవ వేడుకల్లో సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్న విద్యార్థులు

## కుక్కలను చంపకుండా నియంత్రించాలి

➢ కుక్కలన్నింటికి ర్యాబిస్ వ్యాక్సినేషన్ చేయించాలి : ప్రకాశ్‌గౌడ్

➢ మణికొండలో జరిగిన డాగ్స్ వ్యాక్సినేషన్‌లో పాల్గొన్న అమల



మణికొండలోని కాళోజీ పార్కులో బ్లూక్రాస్ సంస్థ ఆధ్వర్యంలో జరిగిన డాగ్స్ వ్యాక్సినేషన్ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్, అక్కినేని అమల తదితరులు

నార్సింగి, జనవరి 28 ప్రభాతవార్త : పెంపుడు కుక్కలతో పాటు వీధి కుక్కలకు సైతం ర్యాబీస్ వ్యాక్షినేషన్‌ను చేయించాలని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్‌గౌడ్ పేర్కొన్నారు. ఆదివారం మణికొండ మున్సిపల్ పరిధిలోని కాళీజీ పార్కులో బ్లూక్రాస్ సంస్థ ఆధ్వర్యంలో డాగ్స్ వ్యాక్సినేషన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అక్కినేని అమలతో పాటు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ముఖ్య అతిథిలుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వీధి కుక్కల సంఖ్యను తగ్గించేందుకు, పలు మున్సిపాలిటీల పరిధుల్లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహిస్తున్నారని వివరించారు. కుక్కలను చంపకుండా వాటి సంఖ్యను నియంత్రించడంలో ఈ విధానం చాలా బాగ పని చేస్తుందన్నారు. ఆపరేషన్ కోసం ఏ ప్రాంతం నుంచి కుక్కలను తీసుకెళ్లారో తిరిగి వారం రోజుల వ్యవధిలో అదే ప్రాంతంలో వదిలి పెట్టడం, ఆపరేషన్ సమయంలోనే వాటికి ర్యాబీస్ ఇంజెక్షన్లు కూడా ఇస్తుండడం మేలు చేస్తుందన్నారు. అనంతరం అక్కినేని అమల మాట్లాడుతూ ప్రతీ ప్రాణికి జీవించే హక్కు ఉందన్నారు. ఏ జీవిని కూడా చంపే హక్కు మనకు లేదన్న వాస్తవాన్ని ప్రతీ ఒక్కరు గుర్తుంచుకోవాలన్నారు. ముఖ్యంగా వీధి కుక్కలను చంపడం చట్ట పరంగా నేరమని హెచ్చరించారు. బ్లూక్రాస్ సంస్థ ఆధ్వర్యంలో వీధి కుక్కలకు చాలా తక్కువ ఖర్చుతో కుటుంబ నియంత్రణ ఆపరేషన్‌లు నిర్వహించడం జరుగుతుందని, ఇప్పటికే ఈ విధానంను రాజధాని శివారుల్లో ఉన్న పలు మున్సిపాలిటీలు అమలు చేస్తున్నాయన్నారు. విశ్వాసానికి కుక్కలు మారుపేరుగా ఉంటాయని, వారానికి ఒక్కసారి అన్నం పెట్టినా, మనలను గుర్తుపడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపల్ కమీషనర్ ఫల్గుణ్ కుమార్, వైస్ ఛైర్మన్ నరేందర్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ కొండకళ్ల రామకృష్ణారెడ్డి, బిఆర్‌ఎస్ అధ్యక్షులు బుద్దోలు శ్రీరాములు, కౌన్సిలర్లు కావ్యశ్రీ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

### ఈ ప్రభుత్వంలోనైనా..
# ఉస్మానియా ఆసుపత్రి
## కొత్త నిర్మాణం జరిగేనా?

**అప్పట్లో ఆర్థికశాఖలో ఉస్మానియా ఆసుపత్రి కొత్త భవనం డిజైన్ ఫైల్ మాయం**

**నూతన ఆసుపత్రి భవన నిర్మాణ డిజైన్‌కు సంబంధించిన డాక్యుమెంట్స్‌ను ఆర్థికశాఖ విభాగంలో డిజైన్‌తోపాటు ఫైళ్లను మాయం చేసినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. ఉస్మానియా ఆసుపత్రిలో నూతన భవనం నిర్మాణం జరిగితే ప్రైవేట్ ఆసుపత్రులకు కొంత ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశ్యంతో ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాల సూచనల మేరకు ఆర్థికశాఖ విభాగంలో ఉన్న కొందరు అధికారులు ఫైల్స్‌తోపాటు డిజైన్ కనిపించడంలేదని తిరిగి మరో నూతన డిజైన్‌ను రూపొందించుకుని తీసుకురావాలని సూచిస్తున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు వాపోతున్నారు.**



ఉస్మానియా ఆసుపత్రిలో నిరుపయోగం ఉన్న శిలాఫలకం

హైదరాబాద్, జనవరి 28 ప్రభాతవార్త: ఆంగట్లో అన్ని ఉన్న అల్లుని నోట్లో శని ఉందన్నా సామెత ఉస్మానియా ఆసుపత్రి నూతన భవనం నిర్మించే విషయంలో అక్షర సత్యంగా మారింది. పెరుగుతున్న రోగులకు అనుగుణంగా ఉస్మానియా ఆసుపత్రిలోని రెండున్నర ఎకరాల ఖాళీ స్థలంలో ఏడు అంతస్థుల భవనం నిర్మాణ పనులకు అడుగుడుగునా పాలకులు, ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాల అడ్డకులు సృష్టిస్తున్నారని ప్రజల నుంచి ఆరోపణలు వినిపిస్తున్నాయి. 2012 సంవత్సరాల క్రితం జూన్ మాసంలో నాటి రాష్ట్ర ముఖ్యమంత్రి నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా పనులను ప్రారంభించేందుకగాను ఉస్మానియా ఆసుపత్రిలో ఇంజనీరింగ్ విభాగం అధికారులు అప్పట్లో యుద్ధ ప్రతిపాదికన శిలాపకం దిమ్మెను నిర్మించారు.కాని నేటికి 12 సంవత్సరాల కాలం అవుతున్న భవన నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేయలేకపోయారు. కాని నిర్మించిన దిమ్మె మాత్రం నిరుపయోగంగా మారింది. నూతన ఆసుపత్రి భవన నిర్మాణానికి నాటి కాంగ్రెస్ ప్రభుత్వం 200 కోట్ల రూపాయల నిధులతో పనులను చేపట్టేందుకుగాను అంచనాలు తయారు చేసి రాష్ట్ర ప్రభుత్వానికి ఇంజనీరింగ్ విభాగం అధికారులు ఆసుపత్రి భవన నిర్మాణం డిజైన్‌తో కూడా పత్రాలను ఆర్థికశాఖకు అందచేశారు. అయితే నూతన ఆసుపత్రి భవన నిర్మాణ డిజైన్‌కు సంబంధించిన డాక్యుమెట్స్‌ను ఆర్థికశాఖ విభాగంలో డిజైన్‌తోపాటు ఫైళ్లను మాయం చేసినట్లు అప్పట్లో ప్రచారం జరిగింది. ఉస్మానియా ఆసుపత్రిలో నూతన భవనం నిర్మాణం జరి గితే ప్రైవేట్ ఆసుపత్రులకు కొంత ఇబ్బంది కలుగుతుందనే ఉద్దేశ్యంతో ప్రైవేట్ ఆసుపత్రుల యాజమాన్యాల సూచనల మేరకు ఆర్థికశాఖ విభాగంలో ఉన్న కొందరు అధికారులు ఫైల్స్‌తోపాటు డిజైన్ కనిపించడంలేదని తిరిగి మరో నూతన డిజైన్‌ను రూపొందించుకుని తీసుకురావాలని సూచిస్తున్నట్లు ఇంజనీరింగ్ అధికారులు వాపోతున్నారు. ఆసుపత్రి నిర్మాణ పనుల ప్రారంభంఒక అడుగు ముందుకు ఆరుఆడుగులు వెనక్కి అనే చందంగామారింది. నిజాంలో కాలంలో నిర్మించిన ఉస్మానియా ఆసుపత్రిలో రాష్ట్రంలోని వివిధ జిల్లాలనుంచి వచ్చిన పేద రోగులకు వైద్యసేవలను అందిస్తూ ముందుకు సాగుతుంది. తెలంగాణ ముఖ్యమంత్రిగా పది సంవత్సరాల పాటు కొనసాగిన కెసిఆర్ మాత్రం ఏనాడు ఆసుపత్రి భవనం నిర్మాణం కోసం పట్టించుకోలేదు. హెరిటేజ్ భవనం కావడంతో నూతన భవన నిర్మాణ పనులను టిఎస్‌హెచ్‌ఎంఐడిసి ఇంజనీరింగ్ విభాగం పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ప్రతి అంతస్థులో సుమారు లక్షయాబై వేల ఎస్‌ఎఫ్‌టి అడుగుల స్థలం ఉంటుందన్నారు.ఏడు అంతస్థు భవన నిర్మాణం జరిగితే పాతభవనంలో ఉన్న జనరల్ మెడిసిన్, జనరల్ సర్జరీ, అర్థో, తదితర విభాగాలను తరలించడంతో పాటు ఆపరేషన్ థియేటర్లను తరలించడం జరుగుతుంది. నర్సింగ్ కళాశాలతోపాటు నర్సింగ్‌హాస్టల్స్‌కు కూడా ఒక అంతస్థును కేటాయించనున్నట్లు తెలిపారు. వైద్యాశాఖ అధికారులు, ఆర్థికశాఖ స్పందించి ఆసుపత్రి నిర్మాణ పనులకు పూనుకుంటే భవనం పూర్తి కావడానికి రెండు

మిగతా సిటీ 3వ పేజీలో

## సమస్యలను పరిష్కరించాలని కాలనీ వాసుల వినతి : ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి



ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి సమస్యలను తెలియజేస్తున్న కాలనీవాసులు

**వనస్థలిపురం, జనవరి 28 ప్రభాతవార్త:** హస్తినపురం డివిజన్ హుడా భారతి నగర్ కాలనీ వాసుల అభ్యర్థనతో ఎల్.బి.నగర్ ఎమ్మెల్యే దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి కాలనీ పార్క్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా కాలనీ వాసులు మాట్లాడుతూ ఈ పార్క్ ప్రహరిగోడ కూడా చిన్నగా కావడంతో వ్యర్థ పదార్థాలు వేస్తున్నారని, దీంతోపాటు పిచ్చిమొక్కలు పెరిగి వికారంగా మారిందనిన్నారు. అదే విధంగా పలువురు మహిళలు మాట్లాడుతూ పార్క్ చుట్టుపక్కల ప్రాంతంలో సాయంత్రం సమయంలో కొందరు ఆకతాయిలు వచ్చి ఇబ్బందులు సృష్టించడం జరుగుతుందని పార్కును సరైన వసతులు ఏర్పాటు చేసి అభివృద్ధి పర్చాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం సుధీర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ పార్క్‌ను రాబోయే రోజుల్లో పచ్చదనం ఉట్టిపడేలా చేస్తామని, వాకర్స్ కోసం అద్భుతమైన వాకింగ్ ట్రాక్‌తోపాటు పార్క్ ప్రహరి గోడ ఎత్తు పెంచి, మట్టి పోయించి ఈ పార్కును అద్భుతమైన రీతిలో తీర్చిదిద్దుతామని తెలిపారు. అలాగే పార్క్ చుట్టుపక్కల ప్రాంతంలో ఆకతాయిలను నివారించేందుకు పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేస్తామని తెలిపి వెంటనే స్థానిక ఏసిపితో ఫోన్‌లో మాట్లాడి సాయంత్రం వేళల్లో పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని తెలిపారు. దీంతో స్థానిక మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సత్యంచారి, శ్రీనివాస్‌నాయక్, రఘుమరెడ్డి, శివారెడ్డి, నాగిరెడ్డి, సయ్యద్, మనలం తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా విశ్వబ్రాహ్మణ సంఘం వార్షికోత్సవం



వార్షికోత్సవంలో ఐక్యత చాటుతున్న విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు

**సరూర్‌నగర్, జనవరి 28 ప్రభాతవార్త:** బాలాపూర్ మండలంలోని నాదర్‌గుల్ తోట జంగారెడ్డి ఫంక్షన్ హాల్‌లో విశ్వబ్రాహ్మణ సంఘం ఐదవ వార్షికోత్సవం ఘనంగా జరిగింది. విశ్వబ్రాహ్మణ ఆత్మీయ సమ్మేళనం వ్యవస్థాపకులు వేములకొండ జంగాచారి, గనోజు రాజుచారి, పులియోజు వెంకటాచారి బృందాల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ వార్షికోత్సవం సందర్భంగా మృతి చెందిన సంఘ సభ్యుల కుటుంబ సభ్యులకు ముఖ్య అతిథులుగా హాజరైన విశ్వబ్రాహ్మణ జాతీయ అధ్యక్షుడు పులిగిల్ల రంగాచారి, రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మదన్‌మోహనచారి, రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు పులిగిళ్ళ శ్రీనివాసచారి, మీర్‌పేట్ కార్పొరేటర్ పసునూరి బిక్షపతిచారి, కృష్ణమాచారిల చేతుల మీదుగా రూ.4 లక్షల రూపాయల చెక్కును అందజేశారు. అనంతరం కార్పొరేటర్ బిక్షపతిచారి మాట్లాడుతూ 2020లో రూ.లక్షతో ప్రారంభమైన సంఘంలో నేడు కోటి రూపాయలు జమ కావడం హర్షణీయమన్నారు. మున్ముందు సంఘ సభ్యులుగా ఉన్న ఇంటి పెద్దలు చనిపోతే వారి కుటుంబాలను ఆదుకోవడానికి వితంతువు పింఛన్లు ఇచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ప్రశాంత్, నరేష్, సురేష్, బ్రహ్మచారి, నయనాచారి, సోమాచారి, శ్రీహరి, శ్రీనివాస్, రాము, మహేష్‌లతో పాటు పలువురు సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## రేపు పెన్షనర్స్ అసోసియేషన్ డైరీ ఆవిష్కరణ

**మలక్‌పేట, జనవరి 28 ప్రభాతవార్త:** మలక్‌పేట సలీంనగర్‌లోని తెలంగాణ రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ నూతన సంవత్సర డైరీని ఈ నెల 30వ తేదీన ఆవిష్కరించనున్నట్లు అధ్యక్షుడు మారం భరత్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి వినయ్‌కుమార్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైతన్యపురి సాయినగర్ సిటిజన్ సేవా సమితి భవన్‌లో మంగళవారం ఉదయం 11 గంటలకు ఆవిష్కరించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం.కోదండరాంతోపాటు డి.సుధాకర్, టి.గోపాలకృష్ణమూర్తి తదితరులు హాజరవుతున్నారని పెద్ద సంఖ్యలో అసోసియేషన్ సభ్యులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

## కాలనీ పరిశుభ్రంగా ఉండాలి : పవన్‌కుమార్



కాలనీవాసులతో మాట్లాడుతున్న కార్పొరేటర్ పవన్‌కుమార్

**హైదరాబాద్, జనవరి 28 ప్రభాతవార్త:** కాలనీ పరిశుభ్రంగా ఉండే విధంగా పారిశుద్ధ కార్మికులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని కొత్తపేట డివిజన్ కార్పొరేటర్ నాయికోటి పవన్‌కుమార్ పేర్కొన్నారు. డివిజన్లోని ఎస్బిహెచ్‌కాలనీ రోడ్ నెంబర్ 3లో ఆదివారం కార్పొరేటర్ పర్యటించి కాలనీవాసులతో పలు సమస్యల గురించి చర్చించారు. వీధిదీపాలు రావడం లేదని, రోడ్లు శుభ్రం చేయడం లేదని, కాలనీలో రోడ్లపై చెత్త పేరుకుపోతుందని, నిరంతరం డ్రైనేజ్ మురుగు నీరు రోడ్లపైకి వస్తున్నాయని కార్పొరేటర్ దృష్టికి కాలనీవాసులు తీసుకువెళ్లారు. అందుకు స్పందించిన కార్పొరేటర్ వెంటనే సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీలో ఎటువంటి సమస్యలు లేకుండా చూడాలని సూచించారు. ప్రజలకు ఇబ్బందులు కలగకుండా అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. కాలనీలో ఎలాంటి సమస్యలు వచ్చిన వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, వెంటనే సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు చేపడతామన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి : అమరేందర్‌గౌడ్



విద్యార్థులకు బహుమతులను అందజేస్తున్న నక్క అమరేందర్‌గౌడ్

**మలక్‌పేట, జనవరి 28 ప్రభాతవార్త:** విద్యార్థుల భవిష్యత్తును ఉన్నతంగా తీర్చిదిద్దడానికి కృషి చేస్తున్నామని లిటిల్ ఏంజిల్స్ హైస్కూల్ ఛైర్మన్ నక్క అమరేందర్‌గౌడ్ పేర్కొన్నారు. ఓల్డ్‌మలక్‌పేటలోని పాఠశాలలో గణతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన ఆటలపోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను అందజేసారు. ఈ సందర్భంగా ఆయనమాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకుని ఉన్నతశిఖరాలకు చేరుకోవాలని ఆకాంక్ష వ్యక్తం చేసారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ డాక్టర్ వర్గీస్ లారెన్స్ తదితరులు పాల్గొన్నారు.

## మినీ శిల్పారామంలో ఆకట్టుకున్న ప్రదర్శనలు



మినీ శిల్పారామంలో కూచిపూడి నాట్య ప్రదర్శనలు ఇస్తున్న కళాకారులు

**ఉప్పల్, జనవరి 28 ప్రభాతవార్త :** ఉప్పల్ మినీ శిల్పారామంలో వారంతపు సాంస్కృతిక కార్యక్రమాల్లో భాగంగా ఆదివారం సిద్ధ నాట్య కళా సమితి నాట్య గురువుల బృందం రామదాసు, రచనలకు నృత్య రూపకం ప్రదర్శించారు. నాట్య గురువు సుధామాల, చంద్రశేఖర్, నళిని, వాణి రమణ, రేణుక ప్రభాకర్, అడపాభరణి, శ్రీలత, సరోజ, శిష్యులు భక్తరామదాసు కీర్తనలు, తారక మంత్రం, హరిహరి రామ, తక్కువేమి మనకు, ఇందిగో భద్రాది సీతా రామచంద్రస్వామి, రామ దయచూడవే, చరణములేయ్ నమితి, శ్రీ రామ కృష్ణ, గోవిందా తదితర సంకీర్తనలను కూచిపూడి నృత్యంలో అభినయించారు. ఓలేటి రంగమణి, డాక్టర్ సుమిత్ర, శ్రీలంక లక్ష్మినారాయణ, రాజ్‌కుమార్ తదితరులు విచ్చేసి కళాకారులను సత్కరించారు. ఆదివారం సెలవు దినం కావడంతో సందర్శకులనుంచి మంచి స్పందన ఉందని తెలిపారు.

## ఆరోగ్య సంరక్షణకు ఉచిత వైద్య శిబిరాలు దోహదపడతాయి : ఎమ్మెల్యే బలాల



ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే బలాల

**మలక్‌పేట, జనవరి 28 ప్రభాతవార్త:** ఆరోగ్య సంరక్షణ కోసం ఉచిత వైద్య శిబిరాలు దోహదపడతాయని మలక్‌పేట నియోజకవర్గ ఎమ్మెల్యే అహ్మద్ బలాల పేర్కొన్నారు. మూసారాంబాగ్ డివిజన్‌లోని ఇంద్రానగర్ బస్తీలో శాలివాహననగర్ పట్టణ ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరాన్ని ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైనందిన జీవితంలో ప్రతి ఒక్కరూ తరచుగా వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు. ప్రజలు ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. మలక్‌పేట క్లస్టర్ వైద్యాధికారి డాక్టర్ బ్రిజున్నీసా, పట్టణ ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్‌కార్డుల ఈ-కెవైసి అప్‌డేట్‌కు గడువు పెంపు: టేకుల శశిధర్‌రెడ్డి

**సరూర్‌నగర్, జనవరి 28 ప్రభాతవార్త:** రేషన్‌కార్డుల ఈ-కెవైసి చేసుకోని వారికి ప్రభుత్వం మరో అవశం కలిస్తూ గడువు పెంచిందని బాలాపూర్ మండల రేషన్‌షాపు డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు, రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షుడు టేకుల శశిధర్ రెడ్డి తెలిపారు. వాస్తవానికి ఈ నెల జనవరి 31వ తేదీ నాటికి ఈ-కెవైసి గడువు ముగియనుందనీ అయితే గడచిన రెండు నెలలుగా అప్‌డేట్ ప్రక్రియ జరుగుతున్నా రద్దీ దృష్ట్యా ప్రభుత్వం అప్‌డేట్ గడువును ఫిబ్రవరి 29వ తేదీ వరకు పెంచిందని ఆయన వెల్లడించారు. ఈ మేరకు ఈ-కెవైసి అప్‌డేట్ చేసుకోని వారు ఈ అవకాశాన్ని వినియోగించుకొని సాధ్యమైనంత త్వరగా అప్‌డేట్ చేసుకోవాలని ఆయన కోరారు. లేనిపక్షంలో రేషన్ సరుకుల్లో కోత పెట్టే అవకాశం ఉందని శశిధర్‌రెడ్డి హెచ్చరించారు.

## నిరుపేదల ఆకలి తీర్చడం అభినందనీయం



భోజనం వడ్డిస్తున్న ధనంజయ్

**హైదరాబాద్, జనవరి 28 ప్రభాతవార్త:** పేదల ఆకలి తీర్చేందుకు రెడీ టూ సర్వ్ ఫౌండేషన్ కార్యక్రమం చేపట్టడం అభినందనీయమని పివిటి మార్కెట్ అధ్యక్షుడు కైరం కొండ ధనంజయ్‌నేత పేర్కొన్నారు. రెడీ టు సర్వ్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం నిలోఫర్, యమ్‌యన్‌జె కాన్సర్ ఆసుపత్రి వద్ద పలువురికి అన్నదానం చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిలుగా ధనుంజయ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి మనిషి ఏదో ఒక రోజు చనిపోవక తప్పదని, ఉన్న కొద్ది రోజులు ఆపదలో ఉన్న తోటి మనిషికి సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఆసుపత్రికి వచ్చే వాళ్ళు చాలా ఇబ్బందుల్లో ఉంటారని వారికి ఒక పూట భోజనం అందించడం సంతోషంగా ఉందన్నారు. సంస్థ వ్యవస్థాపకుడు పెద్ది శంకర్, ప్రకాష్‌యాదవ్, శివనేత, చైతన్య, నితిన్, విష్ణువర్ధన్, చిన్న, వేణు, దేవ, మణి, ఆనంద్, ధన, సత్య, సాయి పాల్గొన్నారు.

## గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న వ్యక్తి అరెస్ట్




గంజాయి చాక్లెట్లు విక్రయిస్తున్న నిందితుడిని అరెస్ట్ చేసిన ఎక్సైజ్ పోలీసులు

**ఉప్పల్, జనవరి 28 ప్రభాతవార్త :** గంజాయిచాక్లెట్లు విక్రయిస్తున్న ఒక వ్యక్తిని ఆదివారం ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. ఉమ్మడి రంగారెడ్డిజిల్లా ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అసిస్టెంట్ కమిషనర్ ఎ.చంద్రయ్య, ఎక్సైజ్ సిఐ చంద్రశేఖర్‌గౌడ్ ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. రామంతాపూర్ గాంధీనగర్‌లో కిరాణ షాపు నిర్వహిస్తున్న పిరోజ్ జేన (39)అలియాస్ రవి ఒరిస్సానుంచి అక్రమంగా గంజాయి చాక్లెట్లు కొనుగోలు చేసి ఉప్పల్ పారిశ్రామికవాడ పరిసర ప్రాంతాల్లో విక్రయిస్తున్నట్లు తెలిపారు. ఇదే క్రమంలో పోలీసులకు సమాచారం అందడంతో పోలీసులు నిఘా ఏర్పాటు చేసి పట్టుకున్నట్లు తెలిపారు. నిందితుడి ఇంటిపై దాడి చేసి తనిఖీలు చేయగా, ఇంట్లో నిల్వ ఉంచిన సుమారు 35 కిలోల గంజాయి ప్యాకెట్లు స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. సుమారు ఏడు వేల చాక్లెట్లు పట్టుబడినట్లు తెలిపారు. యువత గంజాయి చాక్లెట్ల పట్ల అప్రమత్తంగా ఉండాలని అసిస్టెంట్ కమిషనర్ చంద్రయ్య కోరారు. ఈ సమావేశంలో ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఇఎస్ జె.జీవన్‌కిరణ్, ఇఐ ఎ సుభాష్ చందర్‌రావు, ఇఎస్ కురుమనాయకులు, శ్రీనివాసులు, లక్ష్మినారాయణ ఇతర సిబ్బంది పాల్గొన్నారు. ఈ మేరకు ఉప్పల్ ఎక్సైజ్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## ట్రాఫిక్ నిబంధనలను పాటించాలి : ట్రాఫిక్ ఎసిపి సత్యనారాయణ




రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న ఎసిపి సత్యనారాయణ

**మలక్‌పేట, జనవరి 28 ప్రభాతవార్త:** ట్రాఫిక్ నిబంధనలను పాటించాలను పాటించాలని సౌత్ ఈస్ట్ జోన్ ట్రాఫిక్ ఎసిపి సత్యనారాయణ పేర్కొన్నారు. రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని లారీ అడ్డా వద్ద అవగాహన కార్యక్రమాన్నినిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహన దారులు ట్రాఫిక్ నిబంధనలను పాటించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని కోరారు. ద్విచక్రవాహనదారులు హెల్మెట్, కార్లు నడిపేవారు సీటు బెల్టులు ధరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ నర్సింహ్మానాయక్, ఎస్ఐ వెంకటప్పలతోపాటు తదితరులు పాల్గొన్నారు.

## నేడు సబితమ్మ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులకు, కార్యకర్తలకు కృతజ్ఞత సభ

**సరూర్‌నగర్, జనవరి 28 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఆర్‌సిఐ జిల్లెలగూడ రోడ్డులోనున్న ఎస్‌వైఆర్ కన్వెన్షన్ హాల్‌లో సోమవారం ఉదయం 11 గంటలకు మహేశ్వరం నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞత సభను ఏర్పాటు చేశారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యే పట్లోళ్ళ సబితా ఇంద్రారెడ్డి ఆధ్వర్యంలో ఈ సభ జరుగుతుంది. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని పార్టీ వర్గాలు కోరాయి.

## గోపాలకృష్ణానంద స్వామీజీ సేవలు గొప్పవి



మాజీ డిజిపికి ఆధ్యాత్మిక పుస్తకాన్ని అందజేస్తున్న గోపాలకృష్ణానంద

**సరూర్‌నగర్, జనవరి 28 ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ డిజిపి ఆర్ఆర్.గిరీష్‌కుమార్ ఆదివారం మీర్‌పేట్ ప్రశాంతిహిల్స్‌లోని ద్వారకామాయి సాయిబాబా పీఠాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా పీఠాధిపతి శ్రీదత్త సిద్ధాంత ఆదికర్త పూజ్యశ్రీ గోపాలకృష్ణానంద స్వామీజీ మాజీ డిజిపిచే సాయి బాబాకు ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం ఆయనకు స్వామీజీ అనుగ్రహభాషణం చేసి ఆశీస్సులు అందజేసి తాను స్వయంగా రచించిన శ్రీ ఆదిత్య హృదయమనే ఆధ్యాత్మిక పుస్తకాన్ని జ్ఞాపికగా అందజేశారు. ఈ సందర్భంగా మాజీ డిజిపి మాట్లాడుతూ సమాజంలో చెడును పారద్రోలి మంచిని పెంచే విధంగా ఆధ్యాత్మిక బోధనలు చేస్తున్న స్వామీజీ కృషి గొప్పదని అన్నారు. ఈ కార్యక్రమంలో పీఠం మాతాజీ మల్లాది విజయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

## ఉప్పల్ సర్కిల్‌లో విద్యుత్ ఉండని ప్రాంతాలు

**ఉప్పల్, జనవరి 28 ప్రభాతవార్త :** ఉప్పల్ సబ్‌స్టేషన్ పరిధిలోని పలు ప్రాంతాల్లో సోమవారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ నిఖిల్ తెలిపారు. ఉప్పల్ బ్యాంక్‌కాలనీ ఫీడర్ పరిధిలోని బీరప్పగడ్డ, ప్రశాంతినగర్, బ్యాంక్ కాలనీ తదితర ప్రాంతాల్లో ఉదయం పది గంటల నుంచి 12 గంటల వరకు, ఘట్‌కేసర్ ఫీడర్ పరిధిలోని బీరప్పగడ్డ, అన్నపూర్ణకాలనీ, పాత భరత్‌నగర్, న్యూ భరత్‌నగర్, కావేరినగర్, ధర్మపురికాలనీలో మధ్యాహ్నం 12 గంటల నుంచి మధ్యాహ్నం 2వరకు, వెజిటేబుల్ మార్కెట్ ఫీడర్ పరిధిలోని కూరగాయల మార్కెట్, గాంధీనగర్, ఉప్పల్ ప్రధాన రహదారిలో మధ్యాహ్నం 3 గంటలనుంచి సాయంత్రం ఐదు వరకు సరఫరా నిలిపివేస్తున్నట్లు తెలిపారు.

**ఉప్పల్ పారిశ్రామికవాడలో...** ఉప్పల్ పారిశ్రామికవాడలోని పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ కిరణ్‌కుమార్‌రెడ్డి తెలిపారు. ఉప్పల్ పారిశ్రామికవాడ, లో ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు, మెట్రో ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 గంటల నుంచి రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ తెలిపారు.

**రామంతాపూర్‌లో...** రామంతాపూర్ సబ్‌స్టేషన్ పరిధిలోని శ్రీనగర్ కాలనీ ఫీడర్ పరిధిలోని పాలిటెక్నిక్ కళాశాల, శ్రీనగర్ కాలనీ, భరత్‌నగర్, రాజేంద్రనగర్, గాంధీనగర్, ఆనంద్‌నగర్, పిఎస్ కాలనీ, గణేష్‌నగర్, గోఖలేనగర్ పరిధిలో ఉదయం పది గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఎఇ రాములు తెలిపారు. ప్రజలు ఈ అసౌకర్యాన్ని గమనించాలని కోరారు.

## ఆరోగ్యమే మహాభాగ్యం అనే లక్ష్యంతో పేదలకు వైద్య సేవలు : మల్కా కొమురయ్య



ఉచిత వైద్య ఆరోగ్య శిభిరంలో పాల్గొన్న సిబ్బంది నోవాకేర్ హాస్పిటల్స్ డాక్టర్లు

**నాచారం, జనవరి 28 ప్రభాతవార్త:** ఆరోగ్యమే మహాభాగ్యం అనే లక్ష్యంతో పేదలకు వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకుంటున్నామని డిపిఎస్, పల్లవి గ్రూఫ్ ఆఫ్ ఇనిస్టిట్యూషన్స్ చైర్మన్ మల్కా కొమురయ్య పేర్కొన్నారు. ఇందులో భాగంగా పల్లవి మోడల్ స్కూల్లో ఆదివారం ఉచిత వైద్య శిబిరాన్ని బొయిన్‌పల్లి నోవాకేర్ హాస్పిటల్స్ సహకారంతో ఏర్పాటు చేశారు. ఈ శిబిరానికి 250 మందికి పైగా వైద్య సేలను వినియోగించుకున్నారు. వివిద స్పెషలైజేషన్లతో కూడిన ప్రత్యేక బృందాలు ప్రజలకు సేవలందించారు. అవసరమైన వారికి మందులు, వైద్య పరీక్షలను అందించారు. ఈ సందర్భంగా నోవాకేర్ హాస్పిటల్ సీఈవో డా. ప్రమోద్‌గుప్తా, డా.హాసిని చిట్టపరెడ్డి, డా. దేజస్విని రోగులకు సేవందించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపడుతున్న పల్లవి ఫౌండేషన్, నోవాకేర్ హాస్పిటల్ బృందానికి కృతజ్ఞతలు చెప్పారు.

## మల్కాజిగిరినుంచి వైష్ణో దేవికి సైకిల్‌పై యాత్ర



వైష్ణోదేవికి సైకిల్‌పై వెళుతున్న శ్రీనివాస్

**మల్కాజిగిరి, జనవరి 28 ప్రభాతవార్త:** మల్కాజిగిరి గీతా నగర్‌కు చెందినటువంటి సల్లా శ్రీనివాస్ అనే భక్తుడు మల్కాజిగిరి నుండి జమ్ములోని వైష్ణో దేవి అమ్మవారి దర్శనంకోసం ఆదివారం సైకిల్‌యాత్ర ప్రారంభించాడు. సుమారు 22 రోజుల సమయం పడుతుందని ఆయన తెలిపారు. గతంలో మహారాష్ట్రలోని తుల్జాపూర్ భవాని మాత దర్శనానికి పాదయాత్ర సైకిల్ యాత్ర చేశారు.

## నూతన డ్రైనేజీ పనులకు ప్రారంభోత్సవం



డ్రైనేజీ పనులకు ప్రారంభిస్తున్న కౌన్సిలర్ శ్రీలత అనిల్‌కుమార్

**తుర్కయాంజాల్, జనవరి 28 ప్రభాతవార్త:** తుర్కయాంజాల్ మున్సిపాలిటీలోని ఉమార్‌ఖాన్‌గూడలో నూతనంగా నిర్మించే డ్రైనేజీ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కౌన్సిలర్ కరాడి శ్రీలత అనిల్ కుమార్ విచ్చేసి పూజలు నిర్వహించి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అన్నికాలనీలలో దశలవారీగా అభివృద్ధిపనులు చేపట్టి గ్రామ అభివృద్ధి కోసం తమ వంతుగా ప్రయత్నం చేస్తామని పేర్కొన్నారు. పార్టీలకతీతంగా సమస్యలులేని కాలనీలుగా తీర్చిదిద్దేటందుకు కృషి చేస్తామన్నారు. భవిష్యత్తులో చేపట్టే అభివృద్ధి పనులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతోపాటు ఇబ్రహీంపట్నం నియోజకవర్గ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ మల్‌రెడ్డి అనురాధ రామ్‌రెడ్డిల సహకారంతో అభివృద్ధి చేస్తామని తెలిపారు. కార్యక్రమంలో నల్ల బాల్‌రెడ్డి, తుల సుధాకర్‌గౌడ్, నల్ల మల్లారెడ్డి, తూల వెంకటేష్‌గౌడ్, సానం వెంకటేష్‌గౌడ్, బండారు దానయ్య, ఓనమాల లక్ష్మారెడ్డి, తూల బాలుగౌడ్, గద్దం వినయ్, నల్ల ధనుష్‌రెడ్డి, కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## జిల్లెలగూడ శ్రీసాయినగర్ కాలనీ కమిటీ నూతన అధ్యక్షునిగా బొక్క రాజేందర్‌రెడ్డి



అధ్యక్షునిగా ఎన్నికైన కార్పొరేటర్ బొక్క రాజేందర్‌రెడ్డితో నూతన కార్యవర్గం

**సరూర్‌నగర్, జనవరి 28 ప్రభాతవార్త:** మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ 41 డివిజన్‌లోని జిల్లెలగూడ శ్రీ సాయినగర్ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షునిగా డివిజన్ కార్పొరేటర్, కాలనీవాసి బొక్క రాజేందర్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఆదివారం కాలనీలో జరిగిన అసోసియేషన్ సర్వసభ్య సమావేశంలో రాజేందర్‌రెడ్డిని అధ్యక్షునిగా సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అదేవిధంగా అసోసియేషన్‌కు ఉపాధ్యక్షునిగా జి.శ్రీనివాస రావు, ప్రధానకార్యదర్శిగా జెనిగె జంగయ్యయాదవ్, ఉపకార్యదర్శిగా డి.శ్రీనివాసరావు, కోశాధికారిగా వెలగలేటి విశ్వేశ్వర్‌రావు, కార్యవర్గ సభ్యులుగా ఎస్‌విజి కృష్ణమూర్తి, డి.చంద్రమౌళి, బి.నర్సింహ దీక్షితులు, ఆర్‌కె స్వామి, బి.సంతోష్‌బాబు, ఆర్.సురేష్, ఓ.శ్రీను, వి.రంజిత్‌కుమార్, డి.అనిల్‌గౌడ్, సలహాదారులుగా సివి రామకృష్ణ, జెవిఎస్‌ఆర్‌కె ప్రసాద్, సిహెచ్ వెంకటేశ్వర్లు, జి.పవన్‌కుమార్, ఆడటర్‌గా ఎస్.సుబ్బారావులు ఎన్నికయ్యారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి : కార్పొరేటర్ భాగ్యలక్ష్మి

**మలక్‌పేట, జనవరి 28 ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని మూసారాంబాగ్ కార్పొరేటర్ భాగ్యలక్ష్మి పేర్కొన్నారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్రలో భాగంగా బాల దానమ్మ బస్తీ గ్రౌండ్స్‌లో కేంద్ర పథకాల గురించి సింగిల్ విండో కౌంటర్లను ఏర్పాటు చేయగా ఈ కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కోసమే వికసిత్ భారత్ సంకల్ప యాత్ర కార్యక్రమాన్ని ప్రతి ఏరియాలో నిర్వహిస్తున్నామన్నారు. అర్హులందరూ పథకాలను లబ్ది పొందాలన్న సంకల్పంతో ప్రధాని మోడి ఈ సంకల్పయాత్రను ప్రారంభించారని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు శ్రీనుబాబు, యుసిడి ఇంఛార్జి యుగంధర్, డిఎంహెచ్ఓ అధికారి బిర్జిస్‌ఉన్నిసా, వైద్యులు ప్రణీత్, సౌజన్య, శ్రీనివాస్, నసీర్, నాయకులు కొప్పుల దినేష్, యాదగిరి సురేందర్, ప్రభాకర్, లక్ష్మణ్, బాలు, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సాగర్ గ్రామర్ స్కూల్‌లో వార్షికోత్సవ వేడుకలు



ఉప్పల్ సాగర్ గ్రామర్ స్కూల్ వార్షికోత్సవంలో పాల్గొన్న కార్పొరేటర్ ఎం.రజితరెడ్డి, బట్కిరి ధన్‌సాగర్ తదితరులు

**ఉప్పల్, జనవరి 28 ప్రభాతవార్త :** ఉప్పల్ భరత్‌నగర్‌లోని సాగర్ గ్రామర్ స్కూల్ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమానికి స్థానిక కార్పొరేటర్ మందముల రజితరెడ్డి, ప్రొ.కంచె ఐలయ్య, కరస్పాండెంట్ బట్కిరి ధన్‌సాగర్, ప్రిన్సిపల్ స్వప్న తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో కార్పొరేటర్ ఎం.రజిత రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలని సూచించారు. విద్యార్థిదశలోనే నాయకత్వ లక్షణాలు అలవర్చుకోవాలని, అన్ని రంగాల్లో రాణించాలని ఆమె అకాంక్షించారు. విద్యార్థులకు ఉత్తమ భోధన చేస్తున్న సాగర్ గ్రామర్ స్కూల్ ఉపాధ్యాయుల కృషి అభినందనీయమన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతో ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పలువురు విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌ను వీడనున్న సామ నర్సింహాగౌడ్!

### కాంగ్రెస్‌లో తీగలతో పాటు చేరడానికి సిద్ధమన్న మాజీ చైర్మన్

**సరూర్‌నగర్, జనవరి 28 ప్రభాతవార్త:** మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్‌పేట్ మున్సిపల్ మాజీఛైర్మన్, బిఆర్ఎస్ నాయకుడు సామ నర్సింహాగౌడ్ పార్టీకి రాజీనామా చేసి కాంగ్రెస్‌లో చేరుతున్నట్లు ప్రకటించారు. ప్రస్తుతం మున్సిపల్ కార్పొరేషన్‌గా ఉన్న బడంగ్‌పేట్ గతంలో నగర పంచాయతీ/మున్సిపాలిటీగా ఉన్న సమయంలో మొట్టమొదటి చైర్మన్‌గా తానే ఎన్నికై ఎంతో అభివృద్ధి చేశానని ఆయన తెలిపారు. అప్పట్లో ఎమ్మెల్యేగా ఉన్న తీగల కృష్ణారెడ్డి ఆశీర్వాదంతో అభివృద్ధి, ప్రజా సంక్షేమం చేశానని ఆయన గుర్తు చేశారు. అప్పట్లో తన పదవీ కాలం పూర్తి కాకముందే తనపై అవిశ్వాసం పెట్టి అకారణంగా తొలగించారని ఆయన తెలిపారు. అయితే తనను రాజకీయంగా దెబ్బతీయడానికి కుట్రలు జరిగాయని ఆయన పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే తీగల కృష్ణారెడ్డి బిఆర్ఎస్‌ను వీడుతున్నందున తాను కూడా పార్టీ మారాలని నిర్ణయించుకున్నట్లు ఆయన వెల్లడించారు. త్వరలో తీగలతో పాటు తాను కాంగ్రెస్‌లో చేరుతానని నర్సింహాగౌడ్ స్పష్టం చేశారు.